## మనము ఏమి చేయాలి ?

యేసు కాలము సంపూర్ణమైయున్నది, దేవుని రాజ్యము సమీపించియున్నది. మారు మనస్సు పొంది సువార్త నమ్ముడని చెప్పుచు దేవుని సువార్త ప్రకటించుచు, గలిలయకు వచ్చెను (మార్కు 1:14,15).

మారు మనస్సు పొందుట అనగా పాపమనే చీకటిలో జీవించే జీవితమును ఆపి తండ్రి యొక్క ప్రేమ వెలుగులో నడవటం ప్రారంభించడం.

యేసు చెప్పెను నీపూర్ణ హృదయముతోను నీ పూర్ణాత్మతోను నీపూర్ణ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింప వలెననుదియే. ఇది ముఖ్యమైనదియు మొదటిదియునైన ఆజ్ఞ. నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దానివంటిదే. ఈ రెండు ఆజ్ఞలు ధర్మ శాస్త్ర మంతటికిని ప్రవక్తలకును ఆధారమైయున్నవని అతనితో చెప్పెను. (మత్తయి 22:37-40)

పరలోకపు తండ్రీ నన్ను ప్రేమించినందుకు వందనములు. నన్ను నీ ప్రియమైన బిడ్డగా అంగీకరించినందుకు వందనములు.

పరలోకపు తండ్రీ నా పాపములు తొలగించుటకు నీ కుమారుడైన యేసుప్రభువును ఈ లోకమునకు పంపించినందుకు వందనములు.

ప్రియమైన మా తండ్రి పరిశుద్ధాత్మని మా కొరకు, మా హృదయములలో నివసించుటకు పంపినందుకు వందనములు. పరిశుద్ధాత్ముడా మా హృదయములోనికి రండి. సర్వసత్యములోనికి మమ్ములను నడిపించండి . మా పూర్ణహృదయముతో యేసుప్రభువుని ప్రేమించడానికి మరియు ఆయనను వెంబడించుటకు బలపరచండి.

యేసు నామములో అడిగి ప్రార్థిస్తున్నాను
తండ్రీ ఆమెన్!

అడ్రస్
హోలీ మౌంట్ మినిస్ట్రీస్
పాస్టర్. వి. పరంజ్యోతి గారు
దుగ్గిరాల (పోస్ట్ & మండలం)
గుంటూరు జిల్లా
ఆంధ్ర ప్రదేశ్
ఇండియా
**9642003317, 8019843059**
AsiAfrica Ministries, inc.
Website : www.AsiAfricaMinistries.org
Email: office@AsiAfricaMinistries.org

# అందరికీ శుభవార్త



సువార్త ప్రకటించుచు సమాధానము చాటించుచు సువర్తమానము ప్రకటంచుచు రక్షణ సమాచారము ప్రచురించువాని పాదములు, నీ దేవుడు ఏలుచున్నాడని సీయోనులో చెప్పుచున్న వాని పాదములు పర్వతముల మీద ఎంతో సుందరములైయున్నవి.

యెషయా 52:7

యేసు క్రీస్తు ప్రభువును గూర్చిన సువార్త ప్రతి ఒక్కరికీ శుభవార్త !

యేసు పరలోకమునుండి భూలోకములోనికి మన కొరకు దిగి వచ్చినది దేవుడు మనలను ఎంతగా ప్రేమించాడో తెలియజేయడానికి !

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.
-(యోహాను 3:16)

# GOD IS LOVE

యేసు మాత్రమే దేవుని ప్రేమని గూర్చి బోధించగలడు ఎందుకనగా ఆయన మాత్రమే దేవుని ఎరిగినవాడు (మత్తయి 11:27). ఏ ప్రవక్త గాని ఏ భోధకుడు గాని యేసువలె తండ్రిని ఎరుగరు. కారణం యేసుక్రీస్తు ప్రభువు వారు దేవుని యొక్క ఏకైక కుమారుడు.

దేవుడు మన పరమతండ్రి అని మనము ఆయనయొక్క పిల్లలమని యేసు బోధించాడు.

యేసు క్రీస్తు ప్రభువు దేవుని కుమారునిగా ఈ భూలోకమునకు వచ్చినది దేవుడు ప్రేమగల తండ్రి అని మరియు మనము ఆయన ప్రియమైన పిల్లలము అని బోధించదానికి మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమ నను గ్రహించెనో చూడుడి : మనము దేవుని పిల్లలమే - (1 యోహాను 3:1)

సృష్టికి ప్రారంభం ముందే మన పరమ తండ్రి మనలను అందరినీ తనకు ప్రియమైన పిల్లలుగా ఏర్పాటు చేసుకున్నాడు. దేవుడు ఈ సృష్టిని నిర్మాణం చేయకముందే తనతో సహవాసం చేయాలని మనలను తన పిల్లలుగా ఏర్పాటు చేసుకున్నాడు.

మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక. ఆయన క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించెను.

ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపా మహిమకు కీర్తి కలుగునట్లు తన చిత్త ప్రకారమైన దయా సంకల్పము చొప్పున, యేసు క్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషములునై యుండవలెనని జగత్తు పునాది వేయకమునుపే, ప్రేమ చేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచు కొనెను. (ఎఫెసీ - 1:3-6)

దేవుడు తన కుమారుడైన యేసయ్యను మన మధ్యలోనికి సాధారణమైన వ్యక్తిగా ఉండటానికి పంపించాడు. (1 యోహాను 1:14)

మనమందరము పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోయాము (రోమా 3:23). అయితే దేవుడు మన యెడల తన ప్రేమను కనుపరచి, మన పాపముల నిమిత్తము కలువరి సిలవలో ప్రాణము సర్పించటానికి తన కుమారుడైన యేసుక్రీస్తును పంపించాడు.

యేసు ప్రభువు కలువరి సిలువలో మరణించి మూడవ దినమున మరణము నుండి సజీవునిగా తిరిగి వేచి, మన కొరకు స్థలమును సిద్ధపరచదానికి పరలోకమునకు ఆరోహణమయ్యాడు. తద్వారా ఎల్లప్పుడూ ప్రేమ కలిగిన మన తండ్రి ఇంటిలో మనం నివసించగలము.

నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేనియెడల మీతో చెప్పుదును : మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను. (యోహాను 14:2).




దేవుడు ప్రేమ కలిగిన తండ్రి. యేసు మనకు ప్రభువు గాను రక్షకునిగా ఉండాలని తండ్రి యేసును పంపారు. (యోహాను - 3:16).

తండ్రి మరియు కుమారుడు పరిశుద్ధాత్మని మన కొరకు పంపాడు. పరిశుద్ధాత్ముడు మన హృదయములో నివసించి సర్వ సత్యములో మనలను నడిపిస్తాడు.